# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 306 | వరంగల్ | ఆదివారం, 13 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02




ప్రజాపాలనలో ప్రజా సంక్షేమం : సర్పంచ్ పెద్ది | 2



# సీఎంకు మట్టి వినాయకుడి అందజేత

పాలకుర్తి వాణి, హైదరాబాద్ : అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ మట్టి వినాయకుడిని అందజేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.రాష్ట్రంలో వినాయక చవితి సందర్భంగా రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా పర్యావరణహితమైన మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించాలని రాష్ట్ర ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

# ఝాన్సీ రెడ్డిని కలిసిన నేతలు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని కొడకండ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో మండల నాయకులు, యువజన నాయకులుమష్రూమ్ రవీందర్, బిక్షపతి, నాగరాజు, పాలకుర్తి యువజన అధ్యక్షులు రాజేష్ నాయక్, మధు సూదన్, వెన్నం శ్రీనివాస్, బొమ్మరబోయిన శివకుమార్, పనస శ్రీనివాస్ గౌడ్, జలగం సోమయ్య, శ్రీనివాస్, సోషల్ మీడియా నాయకులు నరేందర్, శివ తదితరులు హైద రాబాద్ బంజారా హిల్స్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కొడకండ్ల మండల అభివృద్ధి, ప్రజా సంక్షేమం, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచే యాలని సూచించారు. ప్రజలకు అందుబాటు లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.




WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



పాలకుర్తి వాణి

epaper.palakurthivani.com





# ప్రజా పాలనలో ప్రజా సంక్షేమం

- **స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**
- **సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్**

**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** జనగాం జిల్లా దేవరుప్పుల మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పాత రేషన్ కార్డుల స్థానంలో కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టిందని,రేషన్ సేవల్లో పారదర్శకత పెంచేందుకే ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి స్మార్ట్ కార్డులకు శ్రీకారం చుట్టారన్నారు.ఆధునిక భద్రతా లక్షణాలతో రూపొందించిన ఈ కార్డుల్లో క్యూఆర్ కోడ్ వంటి సదుపాయాలు ఉండటంతో రేషన్ సేవలను మరింత సులభతరం చేయడంతో పాటు పారదర్శకత పెరుగుతుందని,అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,లబ్ధిదారులు తమ రేషన్ కార్డు వివరాలను సక్రమంగా పరిశీలించుకోవాలని,గత ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డుల జారీపై నిర్లక్ష్యం జరిగిందని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పేదల సంక్షేమం కోసం నూతన రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలను అమలు చేస్తోందని,ప్రజా పాలన ద్వారా అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్ర కోమలత, కార్యదర్శి సతీష్,వార్డు సభ్యులు చిలుకూరి నర్సయ్య, గోడిశాల శ్రీనివాస్,కారుపోతుల సందీప్,రమేష్,కారోబార్ వెంకట్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.



## మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి

**ఎస్ఐ దూదిమెట్ల నరేష్**

**పాలకుర్తి వాణి, రఘునాథపల్లి :** గణేష్ మండపాల వద్ద ప్రజలు నిబంధనలు పాటిస్తూ ప్రజలు గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని రఘునాథపల్లి ఎస్ఐ దూదిమెట్ల నరేష్ సూచించారు. మండపాల వివరాలను లొకేషన్ సహా తప్పనిసరిగా తెలంగాణ పోలీస్ పోర్టల్లో నమోదు చేసుకుని విద్యుత్,అగ్ని ప్రమాదాలు సంభవించకుండా,ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అయన పేర్కొన్నారు. మండపాల వద్ద కాపలాదారులను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. రఘునాథపల్లి మండల ప్రజలు అత్యవసర సేవల కోసం 8712685035 ను సంప్రదించాలని అయన సూచించారు.

## పర్యావరణ హితం మట్టి విగ్రహాలు

- **ఆర్ ఆర్ పాన్ షాప్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ**
- **ఉప సర్పంచ్ కిరణ్ కుమార్**

పాలకుర్తి వాణి, పాలకుర్తి : పర్యావరణ హితాన్ని కాంక్షిస్తూ మట్టి విగ్రహాల పూజ భవిషత్ తరాల హితం కోరే చర్య అని పాలకుర్తి గ్రామ ఉపసర్పంచ్ గాదెపాక కిరణ్ అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని ఆర్ఆర్ పాన్ షాప్ యాజమాన్యం మట్టి వినాయక విగ్రహాల పంపిణి కార్యమాన్ని కిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ ప్రకృతి నీ పరిరక్షించాలంటే రసాయన పదార్ధాలతో చేసే విగ్రహాలు ప్రకృతిని నాశనం చేస్తున్నాయని, మట్టి విగ్రహాల పంపిణి కార్యక్రమం సమాజ హితం కోసం చేసే గొప్ప కార్యక్రమం అని కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆర్ ఆర్ యాజమాన్యన్ని ఉపసర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఆర్ యజమాని నంద్యాల ఉమాకర్. నంద్యాల రాజేష్. నంద్యాల రాకేష్. మార్గం సందీప్. వార్డు మెంబెర్ కమ్మగాని సుధాకర్ గౌడ్, దొంగరి మహేందర్, కశిరబోయిన రాజు, దేవరాజు,చేరిపెల్లి అశోక్, గూడూరు లెనిన్,చరగొండ్ల రవి, గాదెపాక రమేష్,మారం రవి,గంగు నవీన్ శర్మ,దేవగిరి రమేష్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా మల్లేష్




**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా జనగామ పట్టణానికి చెందిన జాయ మల్లేష్ ఎన్నికయ్యారు. సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ చేతుల మీదుగా అయన నియామక పత్రాన్ని అందుకున్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పని చేస్తానని ఈ సందర్భంగా మల్లేష్ అన్నారు. తన నియామకానికి సహకరించిన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,పార్టీ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధనవంతి, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,యాదగిరి గుట్ట దేవస్థానం బోర్డు సభ్యులు డాక్టర్ లక్ష్మినారాయణ,నాయక్ పార్టీ,జిల్లా రాష్ట్ర నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



## కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు కిషన్ నాయక్

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఉపాధ్యక్షుడు గా పాలకుర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన గూగుల్ లోతు కిషన్ నాయక్ ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధనవంతి చేతుల మీదుగా తన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జనగాం జిల్లా సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షు పదవిని అప్పగించినందుకు సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,యాదగిరి గుట్ట దేవస్థానం బోర్డు సభ్యులు డాక్టర్ లక్ష్మినారాయణ,నాయక్ పార్టీ,జిల్లా రాష్ట్ర నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.




## మట్టి గణపతుల పంపిణీ

పాలకుర్తి వాణి, పాలకుర్తి : పాలకుర్తి పట్టణ కేంద్రంలో తెలంగాణ పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతి లను పంపిణీ చేశారు. పాలకుర్తి బీసీ హాస్టల్ అధికారి మహమ్మద్ మోయిన్, ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి, పాలకుర్తి మండల కిరాణావర్తక సంఘం అధ్యక్షుడు బోనగిరి కృష్ణమూర్తి తో కలిసి పంపిణీ చేశారు. పకృతి నీ పరిరక్షించాలంటే రసాయన పదార్థాలతో చేసే విగ్రహాలను పకృతిని నాశనం చేస్తున్నాయని, మట్టి గణపతులను ప్రతి ఒక్కరూ ప్రతిష్టించుకొని గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341